# సంగ్రహణాత్మక మదింపు - మౌఖిక పరీక్ష - సూచనలు

**విషయం: తెలుగు**

- ❖ సంగ్రహాణాత్మక మదింపులో 1, 2 తరగతులలో 20 మా. కేటాయించబడ్డాయి. అదేవిధంగా 3,4,5 తరగతులలో 10 మా. కేటాయించబడ్డాయి.
- ❖ 1,2 తరగతులలో 10మా. వినడం-మాట్లాడడం సామర్థ్యానికి కేటాయించబడ్డాయి. పాఠంలోని గేయాలను గాని, అంశాన్ని గానీ వినిపించి దానికి సంబంధించిన ఐదు ప్రశ్నలు అడిగి విద్యార్థులచేత మాట్లాడించాలి.

  ఉదా:- 2 తరగతి: కింది గేయాన్ని విని ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి చెప్పండి.

  చిట్టి చిట్టి మిరియాలు
  చెట్టు కింద పోసి
  ..............................
  ..............................

  అ) బంక మట్టితో ఏమేం చేస్తారు?

  ఆ) ఘల్లు ఘల్లున మ్రోగేవి మరికొన్ని చెప్పండి.

  ఇ) పాఠంలోని బొమ్మలో ఏమేం కన్పిస్తున్నాయి?

  ఈ) కుక్క 'భౌభౌ' మన్నది. మిగతా జంతువులు ఎలా అరుస్తాయోచెప్పండి.

  ఉ) గేయాన్ని పాడి అల్లవారింటికి ఎవరు ఎందుకు వెళ్ళారు?
- ❖ 1, 2 తరగతులలో 'చదవడం' సామర్థ్యానికి 5మా. కేటాయించబడ్డాయి. అక్షరమాల, ఒత్తులు, పదాల చార్టుల ఆధారంగా 5 ప్రశ్నలు ఇవ్వాలి.

  ఉదా:- 1. ఇచ్చిన అక్షరాలను పదాలలో గుర్తించి O చుట్టండి.

  2. ఇచ్చిన పదాలను చదవండి.

  3. అక్షరాలలో తేడాను గుర్తిస్తూ చదవండి.

  4. ఇచ్చిన పదాలను వాక్యాలలో గుర్తించి గీత గీయండి.

❖ 1, 2 తరగతులకు 'సృజనాత్మకత' సామర్థ్యానికి 5 మా. కేటాయించబడ్డాయి. కింది కృత్యాలు నిర్వహించడం ద్వారా మార్కులు కేటాయించాలి.

1. గేయాన్ని లయబద్ధంగా పాడండి.
2. గేయాన్ని అభినయించండి.
3. చిత్రాన్ని గీయండి. పేరు పెట్టండి.
4. చిత్రానికి తగిన వాక్యాలు రాయండి.

❖ 3, 4, 5 తరగతులలో వినడం-మాట్లాడడం సామర్థ్యానికి 5మా. కేటాయించబడ్డాయి. పూర్తి అయిన పాఠాల నుండి విద్యార్థులను ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి.

1. 'సహవాసం' కథను మీ సొంత మాటలలో చెప్పండి.
2. ఏదైనా క్షేత్రం గురించి మీ సొంత మాటలలో చెప్పండి.
3. తోట అందాలు ఎలా విందు చేస్తున్నాయో రాయండి.
4. మీరు చూసిన ఏదైనా పెళ్ళి ఊరేగింపు గురించి వర్ణించి చెప్పండి.
5. జాతీయ జెండాను ఎక్కడెక్కడ, ఎప్పుడెపుడు ఎగరేస్తారో చెప్పండి.

❖ 3, 4, 5 తరగతులలో 'చదవడం' సామర్థ్యానికి 5 మా. కేటాయించబడ్డాయి. పరిచిత పాఠ్యాంశాలలోని విషయాలలో తప్పులు లేకుండా ధారాళంగా చదవగల్గినపుడు మార్కులు కేటాయించాలి.